ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

గురువారం 12 నవంబర్ 2026

భాగ్యనగరానికి చలి షాక్.. శివార్లలో 12 డిగ్రీలే!



హైదరాబాద్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:

హైదరాబాద్‌ను చలిగాలులు చుట్టుముట్టినయ్! పగలు ఎండ మండుతున్నా.. రాత్రి, తెల్లవారుజామున చలి మాత్రం గజగజ వణికిస్తున్నది. రాజేంద్రనగర్‌లో అత్యల్పంగా 12 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పటాన్‌చెరులో 12.6, కుత్బుల్లాపూర్‌లో 14.1, కూకట్‌పల్లిలో 14.5 డిగ్రీలు రికార్డయ్యాయి. నగర సగటు కనిష్ఠ ఉష్ణోగ్రత 16.1 డిగ్రీలుగా ఉంది. శివార్లతో పోలిస్తే నగర కేంద్రంలో ఐదారు డిగ్రీల తేడా కనిపిస్తోంది. రానున్న రోజుల్లో రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2--3 డిగ్రీలు తగ్గే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా. మొత్తానికి భాగ్యనగరంలో పగలు ఎండ.. రాత్రి చలి డబుల్ ధమాకా!



2లో..

ఖాకీ శాఖలో భారీ సర్జరీ!



2లో..

మీడియాకు మోదీ అభివృద్ధి పిలుపు!



2లో..

కిమ్ చేతిలో అణు బటన్‌కు కొత్త రూల్!



3లో..

దువ్వెనతోనే బట్టతలకు చెక్...
సూపర్ టెక్నాలజీ!

గునపం పోటుతో పైసలేసిన్రు!

కొత్త రోడ్డుకు పాతరేసిన్రు..!

- ఇదేం పైసల్ వసూల్ దందా...సార్లూ?
- పబ్లిక్ పైసలతో రోడ్డు వేస్తరు!
- ప్రైవేట్ పనులకు మళ్లో తవ్వేస్తరా!
- ఇంత ఫ్రీడమ్ ఇవ్వడం ఎందుకు సార్లూ?
- అంబర్‌పేట ప్రేమ్‌నగర్‌లో సిత్రం!
- మంచినీటి కనెక్షన్ పేరుతో రోడ్డు ధ్వంసం!
- కాంప్లైంట్లు చేసినా కదలికేది సార్లూ? జనం ఫైర్!

అంబర్ పేట, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:కొత్తగ వేసిన సీసీ రోడ్డు ఇంకా కళ్లు ఆర్వకముందే గుంతల పాలైంది.. అంబర్ పేట డివిజన్ ప్రేమ్‌నగర్‌లోని రిషి హైస్కూల్ దగ్గర రోడ్డు తవ్వకాల పంచాయితీ ఇప్పుడు హాట్ టాపిక్ అయింది.ఓ ఇంటి యజమాని మంచినీటి కనెక్షన్ కోసం మొన్న మొన్ననే లక్షల రూపాయల పబ్లిక్ పైకంతో వేసిన కొత్త రోడ్డును ఎలాంటి అనుమతులు లేకుండానే తవ్వి తమాషా చూస్తున్నరని లోకల్ పబ్లిక్ గుస్సా అవుతుర్రు.

రోడ్డు కొత్తది.. తవ్వకం పాత లెక్కనే !

జనం పన్నుల పైసలతో సీసీ రోడ్డు వేస్తే.. ఎవరి ఇష్టమొచ్చినట్టు వాళ్లు తవ్వేయడమేనా అంటూ పబ్లిక్ ప్రశ్నిస్తున్నరు. మంచినీటి కనెక్షన్ కావాలంటే సంబంధిత శాఖల పర్మిషన్ తీసుకోవాలన్న రూల్స్ గాలికొదిలేసినట్టేనా అంటున్నరు.రోడ్డుపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు, స్కూల్ పిల్లలకు ప్రమాదం పొంచి ఉందిని గుస్సా అవుతున్నరు. దుమ్ము, ధూళితో స్థానికుల బతుకు బేజారవుతోందని శాపనార్థాలు పెడుతున్నరు.

కాంప్లైంట్లు చేసినా కదలికేది సార్లూ?

ఈ వ్యవహారంపై జలమండలి అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నరు. అసలు పర్మిషన్ ఎవరిచ్చారు..? రోడ్డు తవ్వినోళ్లపై యాక్షన్ తీసుకునేదెవరు..? రిపేర్లు చేయించేదెవరు? అన్న ప్రశ్నలు జనం నుంచి దూసుకొస్తున్నాయి.

పబ్లిక్ రోడ్డు అంటే ఎవడి సొంత జాగీరూ కాదు!

తవ్వినోళ్లు హ్యాపీ.. చూసీ చూడనట్టు ఉండే సార్లు బిజీ.. ఇబ్బందులు పడేది మాత్రం సామాన్య జనం..ఇప్పటికైనా అధికారులు స్పాట్‌కు వచ్చి విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకొని రోడ్డును యథాతథంగా పునరుద్ధరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఆందోళన తప్పదని హెచ్చరిస్తున్నారు. జనం ప్రశ్న ఒక్కటే.. రోడ్డు వేయడానికి లక్షలు ఖర్చు పెట్టడం ఎందుకు? తవ్వేయడానికి ఇంత ఫ్రీడమ్ ఇవ్వడం ఎందుకు సార్లూ?



మూడోసారి అదే పోస్టు.. ఉషశ్రీకి కాంగ్రెస్ హైకమాండ్

మళ్లీ జై కొట్టే!

మహిళా కాంగ్రెస్ పగ్గాలు మరోసారి ఆమెకే..పార్టీ బలోపేతమే టార్గెట్ అంటున్న శంబుల!

అంబర్ పేట, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12

: ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా శంబుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్‌కు హ్యాట్రిక్ ఛాన్స్ దక్కింది. వరుసగా మూడోసారి తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పెద్దలకు ఆమె థ్యాంక్స్ చెప్పిందు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వీహెచ్, అంబర్‌పేట ఇన్‌చార్జి డాక్టర్ రోహిన్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా, రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సాధికారతతో పాటు పార్టీని మరింత బలోపేతం చేయడమే తన ముందున్న టార్గెట్ అని, అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తానని ఉషశ్రీ స్పష్టం చేసింది.

బడులకే ఇంటర్ బలం.. ట్రస్మా ఫుల్ సలాం!

11, 12 తరగతుల విలీనానికి జై..స్కూళ్ల అప్‌గ్రేడేషన్‌కు క్లారిటీ ఇవ్వాలె!

అంబర్ పేట, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:



2027--28 విద్యా సంవత్సరం నుంచి 11, 12 తరగతులను పాఠశాల విద్యలో విలీనం చేయాలన్న తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని ట్రస్మా స్వాగతించింది. పదో తరగతి తర్వాత చదువులు ఆపేసే పరిస్థితి తగ్గి, విద్యార్థులకు నిరంతర విద్య అందుతుందని రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. మధుసూదన్ హర్షం వ్యక్తం చేశారు. అయితే గుర్తింపు పొందిన ప్రైవేట్ బడుల్లో ఇంటర్ తరగతులు ప్రారంభించేందుకు పారదర్శకమైన అనుమతులు, ఆచరణయోగ్యమైన నిబంధనలు, ఉపాధ్యాయుల అర్హతలు, మౌలిక సదుపాయాలపై స్పష్టమైన గైడ్‌లైన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పాత విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా యాజమాన్యాలతో చర్చించి విధానం ప్రకటించాలని మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేశ్ రావు, కోశాధికారి పి. రాఘవేంద్ర రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పింఛన్ పైసలకు గ్రీన్ సిగ్నల్..

4.5 లక్షల మందికి పండుగ బొనాంజా!

చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ షురూ..19న ఖాతాల్లో డబ్బులు జమ!

హైదరాబాద్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12



:తెలంగాణలో కొత్త పింఛన్ల పండుగ మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా మరో 4.5 లక్షల మంది అర్హులకు చేయూత పింఛన్లు మంజూరు చేస్తూ గురువారం పత్రాల పంపిణీ షురూ చేశారు. ఈ నెల 18 వరకు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు పత్రాలు అందజేయనున్నారు. అభ్యంతరాలు, సాంకేతిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఈ నెల 19న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా పింఛన్ పైసలు జమ చేయనున్నారు. ఇప్పటివరకు మంజూరైన కొత్త పింఛన్ల సంఖ్య 5,73,625కు చేరింది. నిరుపేదల ఇళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

మాస్కు పెట్టలే.. కేసు తప్పలే!

సీఎం హోదాలో కాదు.. నిందితుడిగా కోర్టు మెట్లు ఎక్కిన రేవంత్!

హైదరాబాద్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:



కరోనా కాలం కేసు మళ్లీ తెరపైకి వచ్చింది. 2021 నాగార్జునసాగర్ ఉప ఎన్నికల ప్రచారంలో కొవిడ్ నిబంధనలు ఉల్లంఘించారన్న కేసులో సీఎం రేవంత్ రెడ్డి గురువారం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. అప్పట్లో పీసీసీ చీఫ్‌గా ఉన్న ఆయన.. ఏప్రిల్ 11న పెద్దవూర మండలం చలకుర్తిలో మాస్కు లేకుండా ప్రచారం చేశారన్న ఆరోపణలతో పోలీసులు కేసు పెట్టారు. నిందితుల వాంగ్మూలాల నమోదు ప్రక్రియలో భాగంగా సీఎం స్వయంగా కోర్టుకు వచ్చారు. ఆయన రాకతో కోర్టు ప్రాంగణంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



నాలాకు పట్టిన మురికి.. ఎమ్మెల్యే కాలేరు పెట్టిన ఉరుకు!

హిటాచీ దిగి పూడికతీత షురూ..పనులు స్పీడప్ చేయాలంటూ క్లాస్!

అంబర్ పేట, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:

గోల్నాక డివిజన్ గంగానగర్ నాలాకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ విజిట్ చేశారు. పేరుకుపోయిన పూడిక మట్టి, తేలియాడే చెత్తను హిటాచీ 200 యంత్రంతో తొలగించి, వాహనాల్లో తరలించే పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల్లో జాప్యం వద్దని, నాలా క్లీనింగ్‌ను ఫాస్ట్‌గా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈ ప్రవీణ్ కుమార్, ఏఈ రామిరెడ్డి పాల్గొన్నారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

స్టాక్ మార్కెట్‌కు రియల్టీ జోష్! ఆటో షేర్లకు అమ్మకాల షాక్..!



వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12

:దేశీయ స్టాక్ మార్కెట్‌లో గురువారం స్వల్ప లాభాల సందడి కనిపించింది. సెన్సెక్స్ 31.61 పాయింట్లు పెరిగి 81,911 వద్ద, నిఫ్టీ 44.30 పాయింట్లు లాభపడి 25,299 వద్ద క్లోజ్ అయ్యాయి. రియల్టీ షేర్లు ఏకంగా 4 శాతం దూసుకుపోగా, బ్యాంకింగ్, మీడియా రంగాలు కూడా జోష్ చూపించాయి. ఆటో షేర్లు మాత్రం నష్టాల బాట పట్టాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలో కొనుగోళ్ల జోరు కనిపించింది. మార్కెట్ నిపుణుల అంచనా ప్రకారం నిఫ్టీకి 25 వేల దగ్గర సపోర్ట్.. 25,500 దగ్గర రెసిస్టెన్స్ ఉండనుంది.



ఖాకీ శాఖలో భారీ సర్జరీ!

21 మంది ఐపీఎస్‌ల బదిలీ. హైదరాబాద్ సీపీగా మహేష్ భగవత్!

హైదరాబాద్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:

తెలంగాణ పోలీస్ శాఖలో ప్రభుత్వం భారీ ప్రక్షాళన చేపట్టింది. ఏకంగా 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ కొత్త పోలీస్ కమిషనర్‌గా మహేష్ మురళీధర్ భగవత్ నియమితులయ్యారు. ఇప్పటివరకు సీపీగా ఉన్న వీసీ సజ్జనార్‌కు అగ్నిమాపక, విపత్తు నిర్వహణ శాఖ బాధ్యతలు అప్పగించారు. స్వాతి లక్రాకు జైళ్ల శాఖ, చారు సిన్హాకు ఏసీబీ, సౌమ్య మిశ్రాకు మహిళా భద్రత విభాగం బాధ్యతలు ఇచ్చారు. ఆర్టీసీ ఎండీగా డాక్టర్ అనిల్ కుమార్, శాంతిభద్రతల ఏడీజీపీగా అకున్ సబర్వాల్ నియమితులయ్యారు. పోలీస్ బాస్‌ల మార్పులతో శాఖలో కొత్త జోష్ మొదలైంది.



22-ఏ భూములకు ఇక విముక్తి!

పెండింగ్ ఫైళ్లకు ఫుల్‌స్టాప్.. సామాన్యుల రిజిస్ట్రేషన్లకు గ్రీన్ సిగ్నల్!

హైదరాబాద్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:

ఏళ్ల తరబడి 22-ఏ భూ సమస్యలతో ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న జనాలకు గుడ్ న్యూస్ చెప్పిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. హైదరాబాద్, రంగారెడ్డి సహా నాలుగు జిల్లాల కలెక్టర్లు, రిజిస్ట్రార్లతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ అనుమతులున్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. జీవో 118, 76, 59, యూఎల్‌సీ, నాలా సమస్యలపై ఒక్క అప్లికేషన్ కూడా పెండింగ్‌లో ఉండొద్దని స్పష్టం చేశారు. ప్రతి వారం ప్రోగ్రెస్ రివ్యూ చేయాలన్నారు. ప్రభుత్వ భూములకు రక్షణ.. నిజమైన యజమానులకు న్యాయం జరగాలని అధికారులకు క్లాస్ పీకారు.

భారత్ సమ్మిట్‌పై కిషన్ రెడ్డి ఫైర్!

ప్రజాధనంతో కాంగ్రెస్ రాజకీయాలా? దేశంపై విషం చిమ్మే వేదికంటూ విమర్శలు!



హైదరాబాద్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:

హైదరాబాద్‌లో జరుగుతున్న భారత్ సమ్మిట్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ప్రభుత్వ పైసలతో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం ఏంటని ప్రశ్నించారు. ఇది భారత్ సమ్మిట్ కాదని, భారత వ్యతిరేక సమ్మిట్ అంటూ మండిపడ్డారు. ప్రధాని మోదీపై తప్పుడు ఆరోపణలు చేయడానికే వేదికను వాడుకుంటున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ విజన్ ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఎన్నికల హామీలు అమలు చేయలేదని, రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితి ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనపై కిషన్ రెడ్డి రాజకీయ అటాక్ చేశారు.



బంగ్లాదేశ్‌లో మళ్లీ బాంబుల మోత!

బస్సులకు నిప్పు.. వీధుల్లో హింస.. హసీనా రాక ప్రకటనతో రాజకీయ సెగ!

వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12

: బంగ్లాదేశ్‌లో మరోసారి అల్లర్లు భగ్గుమన్నాయి. ఢాకాతో పాటు పలు జిల్లాల్లో నాటుబాంబుల పేలుళ్లు, బస్సుల దహనాలు, రహదారుల దిగ్బంధాలు చోటుచేసుకుంటున్నాయి. నవంబర్ 9, 10 తేదీల్లోనే దేశవ్యాప్తంగా 22 అగ్నిప్రమాదాలు, పేలుళ్లు నమోదైనట్లు సమాచారం. ఎంపీ నుస్రత్ తబస్సుమ్ ఇంటిపై కూడా దాడి చేసి నిప్పంటించారు. ఈ ఘటనల వెనుక అవామీ లీగ్ కార్యకర్తల హస్తం ఉందని అధికార పక్షం ఆరోపిస్తోంది. మరోవైపు షేక్ హసీనా డిసెంబర్‌లో స్వదేశానికి వస్తానని ప్రకటించడంతో రాజకీయ వాతావరణం మరింత హీటెక్కింది. పోలీసులు వందలాది మందిని అరెస్టు చేశారు.

ఆర్టీసీ ఉద్యోగులపై దాడులా? ఖబర్దార్!

తప్పు చేస్తే కంప్లైంట్ ఇవ్వండి.. చెయ్యి చేసుకుంటే కఠిన చర్యలే!

హైదరాబాద్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:



ఆర్టీసీ ఉద్యోగులపై భౌతిక దాడులకు దిగితే ఊరుకునేది లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఉద్యోగులు తప్పుగా ప్రవర్తిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలే తప్ప దాడులు చేయొద్దన్నారు. ప్రయాణికులకు మంచి సౌకర్యాలు కల్పించడం ఆర్టీసీ బాధ్యత అయితే, ఉద్యోగులను కాపాడుకోవడం ప్రజల బాధ్యతని చెప్పారు. ఇదిలా ఉండగా, నర్సంపేట డిపోలో ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ కుమారుడు హేమంత్‌కు ఆర్టీసీలో ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. ఇచ్చిన మాట ప్రకారం కుటుంబానికి అండగా నిలిచామని మంత్రి తెలిపారు.

మీడియాకు మోదీ అభివృద్ధి పిలుపు!



2047 వికసిత్ భారత్ లక్ష్యం.. దేశ విజయాలను ప్రపంచానికి చాటాలే!

వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:

ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఢిల్లీలో జరిగిన దీపావళి మిలన్ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులతో ముచ్చటించారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. దేశ విజయాలు, ప్రతిభావంతుల కథనాలు ప్రపంచానికి వినిపించాలని సూచించారు. డ్రగ్స్ రహిత భారత్, జాతీయ ఐక్యత, అభివృద్ధి కార్యక్రమాలకు మీడియా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సానుకూల మార్పులను ప్రజల్లోకి తీసుకెళ్లడమే మీడియా అందించే గొప్ప సేవని పేర్కొన్నారు. కార్యక్రమంలో అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు.



పసికందుపై పైశాచికం! వికసించకముందే వాడిన పసిమొగ్గ..!

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం దిందా గ్రామంలో అమానవీయ ఘటన కలకలం రేపింది. అప్పుడే జన్మించిన పసికందును గుర్తుతెలియని వ్యక్తులు రోడ్డుపక్కన వదిలేయగా, వీధికుక్కల దాడిలో ఆ చిన్నారి మృతదేహం ఛిద్రమైంది. ఈ దృశ్యం చూసిన స్థానికుల గుండెలు తరుక్కుపోయాయి. అబార్షన్ తర్వాత పసికందును పడేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. స్థానిక ఆస్పత్రులు, ప్రైవేట్ క్లినిక్‌ల రికార్డులను పరిశీలిస్తున్నారు. కన్నపేగు బంధాన్నే కాదనుకున్న ఆ కఠిన హృదయాలెవరో తేల్చేందుకు దర్యాప్తు మొదలుపెట్టారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

యూపీలో కొత్త పొలిటికల్ ఫ్రంట్!..ఓవైసీ చంద్రశేఖర్ జోడీ.. 403 సీట్లపై గురి!

వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:



ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో కొత్త పొత్తు తెరపైకి వచ్చింది. ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, ఆజాద్ సమాజ్ పార్టీ నేత చంద్రశేఖర్ ఆజాద్ చేతులు కలిపారు. సోషల్ చేంజ్ ఫ్రంట్ పేరుతో 2027 అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 403 స్థానాల్లో పోటీకి సిద్ధమయ్యారు. దళిత, ముస్లిం ఓటర్లే టార్గెట్‌గా రాజకీయ వ్యూహం రచిస్తున్నారు. ఈ కొత్త కూటమి వల్ల బీజేపీతో పాటు అఖిలేష్ యాదవ్ సమాజ్‌వాదీ పార్టీకి ఎలాంటి ప్రభావం పడుతుందన్నది ఇప్పుడు హాట్ టాపిక్. ముఖ్యంగా ముస్లిం ఓట్లలో చీలిక వస్తే ఎస్పీకి రాజకీయంగా ఇబ్బందులు తప్పవన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

శబరిమల ఎంట్రీపై కొత్త వివాదం!

ట్రాన్స్‌జెండర్ పిటిషన్‌కు కేరళ సర్కార్ అభ్యంతరం..!

వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12



:శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి అనుమతి కోరిన ట్రాన్స్‌జెండర్ పిటిషన్‌పై కేరళ ప్రభుత్వం హైకోర్టులో అభ్యంతరం తెలిపింది. లింగాన్ని నిర్ధారించే అధికారిక లేదా వైద్య ధ్రువీకరణ పత్రాలు సమర్పించకపోతే ఆలయ ప్రవేశంపై అనుమతి ఇవ్వలేమని అఫిడవిట్‌లో పేర్కొంది. తమిళనాడుకు చెందిన సత్యశ్రీ షర్మిళ రహమతాలి గతంలో స్వామివారిని దర్శించుకున్నానని, సంప్రదాయాల ప్రకారం మాలధారణ చేసి దర్శనానికి అనుమతించాలని కోరారు. ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు కూడా ధ్రువీకరణ పత్రం అవసరమని వాదించింది. ఈ అంశంపై హైకోర్టులో విచారణ కొనసాగుతోంది.

కిమ్ చేతిలో అణు బటన్‌కు కొత్త రూల్!

అమెరికా దాడి భయమా? 54 ఏళ్ల తర్వాత ఉత్తర కొరియా రాజ్యాంగంలో భారీ మార్పులు!



వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:అమెరికా దాడుల భయంతో ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొత్త రాజ్యాంగంలో అణ్వాయుధాల కమాండ్ వ్యవస్థను మార్చారు. అణు దళాల బాధ్యతను స్టేట్ అఫైర్స్ కమిషన్‌కు అప్పగిస్తూ, తన తర్వాత వాటిని ఎవరు నియంత్రించాలో నిర్ణయించే అధికారం మాత్రం కిమ్ వద్దే ఉంచుకున్నారు. తనకు ఏమైనా జరిగినా అణు ప్రతీకార వ్యవస్థ కొనసాగాలన్నదే ఈ మార్పుల ఉద్దేశమని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. మరోవైపు దక్షిణ కొరియాను శత్రువుగా పేర్కొన్న పదాలను రాజ్యాంగం నుంచి తొలగించినట్లు సమాచారం. ఈ మార్పులతో అంతర్జాతీయంగా కొత్త చర్చ మొదలైంది.

మహిళా కోటాపై ఢిల్లీ మళ్లీ కసరత్తు!

లోక్‌సభ సీట్లు 850కి పెంపు ప్రతిపాదన.. ప్రత్యేక సమావేశాలకు కేంద్రం రెడీ!



వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్ర ప్రభుత్వం మరోసారి కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. రాజ్యాంగ సవరణ బిల్లుకు ఆమోదం కోసం పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 543 నుంచి గరిష్ఠంగా 850కి పెంచాలన్నది ప్రతిపాదన. తద్వారా పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలుకు మార్గం సుగమం కానుంది. ఈ బిల్లుకు లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీ, అంటే ప్రస్తుత సంఖ్యాబలం ప్రకారం 361 ఓట్లు అవసరం. గతంలో విఫలమైన బిల్లును ఈసారి గట్టెక్కించేందుకు కేంద్రం వ్యూహం రచిస్తోంది.

ట్రెండింగ్, క్రైం

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

బిగ్ బాస్ హౌస్‌లో శివ, ప్రియాంక..ఎంగేజ్‌మెంట్ లొల్లేంది..?



సిన్మా ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:

బుల్లితెరపై నడిచే బిగ్ బాస్ షో గురించి ఎప్పుడూ రచ్చ జరుగుతూనే ఉంటుంది భాయ్. ఈసారి హౌస్‌లో శివ, ప్రియాంక జైన్ మోకాళ్లపై కూర్చొని ఉంగరాలు మార్చుకుంటూ నిశ్చితార్థం చేసుకున్నారు. హౌస్ మేట్స్ అందరూ వీళ్లను ఎత్తుకొని తెగ హంగామా చేశారు, డ్యాన్స్‌లతో ఇరగదీశారు. ఇదంతా చూసిన జనాలు మాత్రం.. "అరే, ఆల్రెడీ పెళ్లైన వాళ్లకు ఎంగేజ్‌మెంట్ ఏంట్రా బాబూ, జనాలకు పిచ్చోళ్లను చేస్తున్నారా?" అంటూ పరేషాన్ అవుతున్నారు. అసలు ఈ షో నిజంగానే మనందరికీ దివానా చేస్తుందా అని అందరూ తలలు పట్టుకుంటున్నారు!

శృతి హాసన్..
చాక్లెట్ బ్రౌన్ లుక్



సిన్మా ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:

స్టైలిష్ చాక్లెట్ బ్రౌన్ కార్సెట్ లుక్‌లో శృతి హాసన్ అదరగొట్టింది భాయ్! ఈ స్టూడియో షూట్‌లో ఈ బ్యూటీ ప్రదర్శించిన అల్టిమేట్ గ్లామర్ చూస్తే మతిపోవాల్సిందే, పక్కా కిరాక్ ఉంది మావ!

మానుషి చిల్లర్..
గోల్డెన్ గ్లో

సిన్మా ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:

మానుషి చిల్లర్ మెరిసే బంగారు సీక్విన్డ్ స్ట్రాప్‌లెస్ డ్రెస్‌లో అప్సరసలా మెరిసిపోయింది. ఈ గోల్డెన్ లుక్ సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తోంది ...



ఆహానా కుమ్రూ..
ఫెస్టివల్ వైబ్స్

సిన్మా ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12

:ఆహానా కుమ్రూ తన తాజా పిక్స్‌లో పండుగ వాతావరణాన్ని సజీవంగా ఉంచింది యార్. ఈ కలర్‌ఫుల్ లుక్ చూస్తుంటే ఎవరికైనా ఫెస్టివల్ జోష్ వచ్చేస్తుంది కదా!





గ్లోబల్ లెవెల్‌లో..నితేశ్ తివారీ
'రామాయణం' హవా

సిన్మా ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12

:నితేశ్ తివారీ తెరకెక్కించిన 'రామాయణం' బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది భాయ్! బుక్‌మైషోలో తొలి వారంలో రోజూ 1 మిలియన్‌కు పైగా టికెట్లు అమ్ముడై ఇండియన్ సినీ హిస్టరీలో ఆల్ టైమ్ రికార్డు క్రియేట్ చేసింది. ప్రపంచవ్యాప్తంగా కేవలం 6 రోజుల్లోనే రూ.900 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. మన దేశంలోనే కాకుండా ఇండోనేసియా, హాంకాంగ్, మెక్సికో, కజకిస్థాన్, బ్రెజిల్ లాంటి విదేశాల్లోనూ ఈ సినిమా రిలీజ్ అవుతుండటం విశేషం. నమిత్ మల్హోత్రా భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ రామాయణ జోరు సెకండ్ వీక్‌లో కూడా తగ్గేదేలే అంటుంది!

ప్రియదర్శి 'ఇడుపు కాయితం'
టీజర్ ముచ్చట్లు ఎట్లున్నయంటే....?


సిన్మా ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:



టాలీవుడ్‌లో కొత్త కథలతో అదరగొట్టే ప్రియదర్శి ఇప్పుడు 'ఇడుపు కాయితం' అనే ఇంట్రెస్టింగ్ సినిమాతో వస్తున్నాడు బాస్! ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు మాటలతో షురూ అయిన ఈ టీజర్ ఫుల్ కామెడీ, లవ్, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కిర్రాక్ పుట్టిస్తోంది. ప్రియదర్శి శ్రీను పాత్రలో, జానపద సింగర్ నాగదుర్గ శ్రీలత పాత్రలో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇస్తున్నారు. అయితే పెళ్లి చూపులు, సరదాలతో సాగిన కథ చివరకు విడాకుల పత్రం (ఇడుపు కాయితం) దగ్గరకు ఎందుకు ఆగింది అనేదే అసలు ట్విస్ట్! దీపావళికి వచ్చిన 'బారాత్ బీట్' సాంగ్‌తో అదరగొట్టిన ఈ చిత్రం డిసెంబర్ 11న థియేటర్లలోకి వస్తోంది, చూడాల్సిందే!

గురుకుల పాఠశాలలో వింత ఘటన:
10 మంది బాలికల జడలు కటింగ్!

వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:



పల్నాడు జిల్లా సత్తెనపల్లి రూరల్ మండలం రామకృష్ణాపురంలోని బాలికల గురుకుల పాఠశాలలో విచిత్రమైన ఘటన కలకలం రేపుతోంది భాయ్! రాత్రి హాయిగా నిద్రపోయిన పది మంది ఎనిమిదో తరగతి స్టూడెంట్లకు ఉదయం లేచేసరికి షాక్ తగిలింది. పడుకునేటప్పుడు ఉన్న జడలు తెల్లారేసరికి కత్తిరించి కనిపిస్తున్నాయి. గత వారంగా ఇదే తంతు జరుగుతుండటంతో చిన్న పిల్లలు రాత్రి పూట నిద్రపోవడానికి భయపడిపోతున్నారు. హాస్టల్‌లోకి దొంగలు వస్తున్నారా లేక తోటి విద్యార్థులే ఇలా చేస్తున్నారా అనే దానిపై పెద్ద రచ్చ జరుగుతోంది. ప్రిన్సిపాల్ రజనీకుమారి మాత్రం ప్రభుత్వమిచ్చిన కత్తెరలతో వాళ్లే కట్ చేసుకున్నారని చెబుతుంటే, తల్లిదండ్రులు మాత్రం ఆస్సర్ నమ్ముకుండా సీరియస్ విచారణ జరిపించాలని పోలీసులకు కంప్లైంట్ చేశారు. అసలు ఈ వింత మిస్టరీ ఏంటో తేలాలి బాస్!

దువ్వెనతోనే బట్టతలకు చెక్...
సూపర్ టెక్నాలజీ!



వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12

:బట్టతల ఇక శాశ్వత సమస్య కాకపోవచ్చునేమో యార్! చైనాలోని బీహ్యాంగ్ యూనివర్సిటీ ఇంజినీర్లు జస్ట్ ఒక దువ్వెనతో తల దువ్వుకుంటే చాలు, తిరిగి జుట్టు మొలిచేలా 'డిటాంగిల్' అనే ఎలక్ట్రిఫైడ్ కోంబ్ తయారుచేశారు. ఈ దువ్వెనకు ఉండే చిన్న ఎలక్ట్రోడ్లు, ఔషధ క్యాప్సూల్స్ మామూలు క్రీమ్‌ల కంటే తొమ్మిది రెట్లు లోపలికి వెళ్లి జుట్టు కుదుళ్లను ప్రేరేపిస్తాయి. కేవలం నెల రోజుల్లోనే ఊడిపోయిన జుట్టు తిరిగి వచ్చేలా ఇది పనిచేస్తుందని ఎలుకలపై చేసిన ప్రయోగంలో నిరూపించారు. సైడ్ ఎఫెక్ట్స్ ఇచ్చే టాబ్లెట్లు, సరిగ్గా పనిచేయని క్రీమ్‌లకు బదులు, రోజూ తల దువ్వుకునే చిన్న అలవాటుతోనే బట్టతలను పారద్రోలే రోజులు త్వరలోనే రాబోతున్నాయి!



ఏడాదికి కోటి రూపాయల జీతం...
వీడియో గేమ్ జాబ్!

వెబ్ డెస్క్, ఇయ్యాల్టి న్యూస్, నవంబర్ 12:

వీడియో గేమ్స్ ఆడటం అంటే అందరికీ ఇష్టమే, కానీ అదే పని చేస్తూ ఏడాదికి కోటి రూపాయలకు పైగా సంపాదించే లక్కీ ఛాన్స్ వస్తే ఎలా ఉంటుంది బాస్! అమెరికాకు చెందిన 'కల్షి' అనే సంస్థ 'జీటీఏ-6 రీసెర్చర్' పేరుతో ఓ అదిరిపోయే రిమోట్ జాబ్ ప్రకటించింది. దీనికి ఏడాదికి రూ.88 లక్షల నుంచి రూ.1.06 కోట్ల వరకు సాలరీ ఇస్తున్నారు. ఈ ఉద్యోగం వచ్చినవాళ్లు జీటీఏ-6 గేమ్ విడుదలైన రోజు నుంచి రాత్రింబవళ్లు ఆడుతూ లైవ్ స్ట్రీమింగ్ చేయాలి. గేమ్‌లోని లియోనిడా నగరాన్ని ఒక ప్రయోగశాలగా చూసి అక్కడి ధరలు, వ్యాపారాలు, ప్రజల ఖర్చులపై పూర్తి నివేదిక ఇవ్వాలి. అంతేకాదు, రూ.12 లక్షల గేమింగ్ అలవెన్స్, 100 అంగుళాల టీవీ, ప్లేస్టేషన్-5, రోజువారీ ఫుడ్ క్రెడిట్స్ కూడా ఫ్రీగా ఇస్తున్నారు. 18 ఏళ్ల నిండి, 10 సంవత్సరాల గేమింగ్ అనుభవం ఉన్నవాళ్లు ఎవరైనా దీనికి అప్లై చేసుకోవచ్చు!

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396